# నాగలి

దీర్ఘకవిత



గంటేడ గౌరునాయుడు



# నాగలి

గంటేడ గౌరునాయుడు

**శ్రీకాకుళసాహితి**

**'హరిత'**

**విశాఖ 'ఎ' కాలని, శ్రీకాకుళం**

**నాగలి** (దీర్ఘకవిత)

| | | |
|---|---|---|
| కవి | : | గంటేడ గౌరునాయుడు |
| ప్రచురణ | : | శ్రీకాకుళ సాహితి |
| ముఖ చిత్రం | : | ఎం.గణేష్, హైదరాబాద్ |
| ప్రథమ ముద్రణ | : | అక్టోబరు, 2006 |
| ప్రతులకు | : | 1. జి.కిరణ్ కుమార్, నాయుడు వీధి, కురుపాం, విజయనగరం జిల్లా - 535 524.<br>2. బి. ఇల్లంనాయుడు, ప్రధానోపాధ్యాయులు, వివేకకాలనీ, బెలగాం, పార్వతీపురం. |
| ముద్రణ | : | ప్రజాశక్తి ప్రింటింగ్‌ప్రెస్, హైదరాబాద్ |
| డి.టి.పి | : | ప్రింట్‌పాయింట్ మల్టీకలర్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ విజయనగరం-535002, ఫోన్ : 220456 |

“నా

ప్రాణదీపం ఆరనీకుండా

అరిచేతులు అడ్డుపెట్టి

కాపాడుకున్న ప్రియమిత్రులకు”

# కృతజ్ఞతలు..

తాను ముందలేరు పట్టి సాహితీక్షేత్రంలో
వాక్యాల చాళ్ళు పోయడం నేర్పిన సోదరుడు
మిత్రుడు ఎ.అప్పలనాయుడుకు,

ఈ 'నాగలి' సాహితీలోకంలోకి రావడానికి
సహకరించిన మిత్రులు శ్రీ బి.ఇల్లంనాయుడు
మాష్టారికీ,

నాగలి పని బాధ్యతను పైన వేసుకున్న మిత్రుడు
జి.ఎస్.చలంకి,

ఆత్మీయ స్పర్శతో... ప్రేమపూర్వక పలకరింపుతో
నాలో కొత్త శక్తిని నింపిన
బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులకు,

శ్రీకాకుళ సాహితి, స్నేహకళాసాహితి,
కథానిలయం, యువస్పందన, సాహితీస్రవంతి,
వెలుగు, చైతన్యభారతి, విజ్ఞాన వివర్ధని,
సాహితీలహరి, కవితా వేదిక మిత్రులకు,

నాగలిని అందంగా తీర్చిదిద్దిన ఎం.గణేష్,
హైదరాబాద్ గారికి

డి.టి.పి.చేసిన బాలు గారికి...

# ఒకమాట

నాగలిగోత్రంలో పుట్టినందుకు హలంపట్టిన చేతులతో కలం పట్టి మరుగున పడుతున్న మన మాటకు జీవద్భాష- మాండలిక భాషకు కావ్యగౌరవం కలిగిస్తున్న కవి, కథకుడు గౌర్నాయుడు కరువులు, వరదలు, కలిసిరాని పంటలు, గిట్టుబాటుగాని ధరలతో వ్యవసాయానికీ.... పంటభూములకు దూరమై వలసలు పోతున్న ప్రజలకు ప్రాణాధారమై పట్టెడు మెతుకులు పెట్టే నాగలి 'పటుంజ' పట్టు తప్పి 'బిర్రసీల' బిగువు కోల్పోయి పురావస్తు ప్రదర్శనశాలలో ప్రదర్శన వస్తువుగా నైనా నిలుస్తుందో లేదో నన్న ఆవేదనతో నాగలి పూర్వవైభవం కోసం పడే తపన ప్రతి వాక్యంలోనూ ప్రస్ఫుటమౌతుంది నాగలి దీర్ఘకవితలో.

చదువు ఉద్యోగాల పేరుతో మన మూలాల్ని మరిచిపోతున్న సమయంలో ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకొనేలా చేసిందీ నాగలి. నన్నునేను గుర్తు చేసుకునేలా చేసిందీ నాగలి. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ప్రతివాడూ ఎప్పుడో ఒకప్పుడు నాగలి పట్టినవాడో, నాగలి వెనక నాలుగు అడుగులు నడిచినవాడో అయివుంటాడు. అందుకే యీ నాగలిని నలుగుర్లోకి తెస్తే బాగుణ్ణనిపించింది. రైతుగా అది నా బాధ్యతా.. భాగ్యమూ.. అనిపించింది.

సరే.... ఏరుపూసి సిద్ధంగా వుంచాడు కవి....

ఇక నడవండి నాగలి వెంట.....

**బి.ఇల్లం నాయుడు**
ప్రధానోపాధ్యాయుడు
జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల,
కురుపాం.

కురుపాం,
02-10-06.

# కవీ.... నీ... నాగలి వెనుక నడువనీ మమ్మల్ని.... !

ఔను గౌరునాయుడుకే గాదు, అందరికీ యీ ప్రశ్న యెదురు కావచ్చును, యెప్పటికైనా.. లేదూ, యీపాటికే యెదురై వుండొచ్చు... !

అన్నింటికీ మార్పులొచ్చాసాయి. రూపమూ, సారమూ - రెండూ గూడా మారిపోతున్నాయి. (గురుదేవోభవ... గురుకుల విద్యాశాలలు ఇంటర్నెట్ వెబ్‌సైట్‌లో ఔట్‌సోర్సింగ్ కార్యాలయాలైనట్టు) మార్పు అనివార్యం. అయితే, అది మానవాళికి మరింత మంచిని చేయాలి తప్పా, మార్కెటింగ్ చేయటం కాదు. అన్నీ, మార్కెట్ తక్కెటలో తూకం వేయటాన, మంచికి అర్థం - లాభమా, నష్టమా, ఎంతశాతం.... అనే భావన రూపుదిద్దు కుంటోంది. మార్పును మార్కెట్ శాసిస్తోంది - యిదీ యిప్పటి విషాదం!

మార్కెట్ - మనమింకో శతాబ్దానికో, యెప్పటికో చేరుకోగల - చంద్రగ్రహ సేద్యానికి సాధనా సామగ్రిని, యిప్పుడే యిరవై నాలుగ్గంటలూ మనకు, వేనవేల స్కీముల్లో చౌకధరల్లో అమ్మచూపుతుంది. అది, యివ్వాళ, యిప్పటి మన నేల సేద్యానికి సాధనమైన - నాగలిని తొలుత చిన్నబుచ్చు తుంది. తర్వాత, నాగలి నించి మరొకదానికి మరలి పొమ్మంటుంది. కొసకు, నాగలిని మరచిపోయేట్టు చేస్తుంది. చివరకి మన మనవళ్ల తరం వాడు 'నాగలి'ని చూసి, విస్తుపోయి- స్వస్తిక్ ఆకారం చుట్టూ ఊహలు చేర్చి పోల్చుకు ప్రయత్నించి, విఫలులై, మనల్ని ప్రశ్నిస్తారు - అదేవిటని ?

'నాగలి' ..... !

వ్యవసాయ ఉత్పత్తి సాధనం... ! ఉత్పతిలో మార్పుకోసం ఉత్పత్తి సాధనాల వెదుకులాట ఆదిమానవ కాలం నించీ ఆధునిక మానవ కాలం వరకూ కొనసాగే ప్రక్రియ. ఉత్పత్తి కేంద్రాలైన ప్రకృతి సమష్టి ఆస్తిగా ఆదిమ కాలంలో వుండేది. సమష్టి ఆస్తిని వ్యక్తిగత ఆస్తిగా మార్చుకోవటమే, ఆదిమ మానవ దశ తర్వాత జరిగిన చరిత్ర. రాచరికం, జమీందారీ, ఇనాందారీ, యింకా యిప్పటి ప్రజాస్వామికం - యేదన్నా కావచ్చు - సమష్టి ఉత్పత్తి కేంద్రమైన 'ప్రకృతి'ని - వ్యక్తిగత ఆస్తిగా మార్చి, సంరక్షించే సంస్థాగత విధానాలే అవన్నీ! సమష్టి నుంచి వ్యక్తికీ, వ్యక్తి నుంచి మార్కెట్‌కీ (మల్టీ నేషనల్ కంపెనీలు) దఖలు గావటమే- యిప్పటి గ్లోబలైజేషన్ తాత్త్వికత. ఈ తాత్త్వికత ఫలితంగా జరిగే విధ్వంసాన్ని - వొకానొక నేల నించి, నాగేటి చాళ్ల నించి, నడిచి నడిచి, నడిచి విరిగిన నాగలి నుంచి.... కవిత్వాన్ని విన్పించేడు గౌరునాయుడు.

నాగలి... నడిచే ప్రశ్నరా బాబూ....! నాగేటి చాలు సమాధానంరా నాయినా...! నాగలే ప్రశ్నించాలి, నాగలే సమాధానం కనుగొనాలి - అంతే తప్పా, సమాధానానికి, నాగలి మరొక్కాడకెళ్ల గూడదు. మరొకళ్ని వెదకమన గూడదు. పంచాంగాలిప్పగల్రు, సిద్ధాంత రాద్ధాంతాలు చెయ్యిగల్రు, అదునూ పదును లేదనగల్రు, గత్తం (జ్ఞానం) చాలదనగల్రు, ఆ యజ్ఞం (జల యజ్ఞం) యీ యజ్ఞం చెయ్యాలనగల్రు. యజ్ఞ ఫలాలెవరివి కాగలవో- యే పురాణమైన చెప్పగలదు. అంచేత- .... నాగలీ! నువ్వే పోయాలి సమాధానాల నాగేటి చాలు.

నాగలి..... ముందరి కాలపు సేద్యం.... నాగలి కాలపు సేద్యం... నాగలి అనంతర సేద్యం.. ఒక్కసారి ఆలోచించండి. ఎన్నెన్ని అనుభూతులూ, ఆనంద విషాదాలూ తలపులోకి వొస్తాయో!

వేల లేదా వందల సంవత్సరాల నాగేటి చాలులో పండిన జీవన సంబరాల సంరంభాల చరిత్రను తడుము కోండి నాయన్లారా- యిన్నిన్ని పాత తరాల చెమటా, చీమూ, నెత్తురూ, వినోదమూ, విషాదమూ మీ గుండెల నిండా సుళ్ళు తిరుగుతాయి. గతాన్నీ, పాతనీ, చరిత్రనీ పునశ్చరణ చేసుకోడమంటే- కొత్త చరిత్రని సృష్టించుకోటానికే తప్పా నాటును, పాతని పట్టుకు యేలాడటానిగ్గాదు.

'నాగలి'...ని యెప్పటికీ అదొక అపురూప పరికరమనుకొని- యే రైతూ, దాన్నే పట్టుకు యేలాడాలని అనుకోడు. తన సృష్టి పురోగమనానికి- నాగలినీ మరింత మెరుగుపరచ చూస్తాడు. దాన్ని యాంత్రీకరణ చేయాల్సొస్తే చేస్తాడు. తనూ, తను పెంచి పోషించే పశువులూ, యింకా యింకా చెమటలు చిందించి, శుష్కించాలని కోరుకోడు. శ్రమ తగ్గించే సాధనం, ఉత్పత్తి పెంచే పరికరం కావాలని కోరుకుంటాడు. కాకుంటే- అది తన చేతుల్లో వుండాలి. నాగలిలా- తన భుజాన, తన సాధనంగా వుండాలను కుంటాడు. తన సాలలో, తన అదుపులో గాకుండా- యెవరి బజారులో, యెవరి సొత్తుగానో వున్న యే (యంత్ర) పరికరమయినా, తనకి రెంటికి చెడ్డ రేవడ్ని చేస్తుందని రైతు భయపడ్తాడు. ఆ భయానికి ఆస్కారం లేదా?

నాగలి పట్టి రైతు- సమస్త లోకానికీ బువ్వపెట్టేడు. ప్రకృతితో ఘర్షణా, మైత్రీ సాగించి, దాన్ని జయించి, దాని చేతిలో ఓడి తరతరాలుగా పర్యావరణ రక్షకుడైనాడు రైతు. చాకలి, మంగలి, మేదరి, కమ్మరి, సమస్త వృత్తుల సమ్మేళనంలో సహజీవనం చేసాడు రైతు. జంతుజాలాలకూ పశుపక్ష్యాదులకూ.... యిన్ని తిండి గింజలిచ్చి పోషించాడు. ఇంటి ముంజూరు పెణకకు వేలాడ గట్టిన వరికంకులు... పిచ్చుక పిల్లల

కడుపులు నింపడానికే గదా! (పిచ్చుకల దగ్గర... యూజర్ చార్జీలు వసులు చేయటం, యిప్పటికీ కాదు యెప్పటికీ రైతు చేయలేడు).

ఇప్పుడొకసారి- రైతు ఇంటి ముంజూరు పెణక తల్చుకోండి. కంకులు వేలాడవు, పిచ్చుకలసలే వాలవు. ముంజూరు గడపదాటి, మునివాకిట దాటి, వీధిలోకి అడుగుపెట్టండి. పథకాల నిధులు మింగిన రోడ్లూ, బిల్డింగులూ, బోర్డులూ, వార్డులూ, జెండాలతో, పచ్చదనాల పల్లె పచ్చదనం కోల్పోయి కన్పిస్తుంది. పంటలూ, పశువులూ, పండగలూ, పబ్బాలూ, ఆటపాటల రచ్చబండలో, రామకోవెలలో... కన్పించవు పల్లెల్లో. ఇంటిపెద్దను కోల్పోయిన యిల్లులా వుంటోంది పల్లె! పల్లెకు పెద్ద దిక్కు రైతు.

ఇవ్వాళ యిదేవిటని 'నాగలి' గురించి అడిగినవాళ్లే, రేపు 'ఇతనెవరు' అని రైతుని గూర్చి అడుగుతారు. నాగలీ, పొలమూ, పంటా, రైతూ, ఆరు ఋతువులూ అక్కరలేని కాలమొచ్చింది. కాదు, కాదు, వాటి అర్థాలు మార్చే అత్యాధునికానంతర కాలం వచ్చింది. ఇప్పుడు పొలం అంటే - ఫాంహౌజ్. రైతంటే- ఇంటర్నెట్‌లో మార్కెట్ కోసం- కంప్యూటర్ క్లిక్ చేసే ప్రోగ్రామర్.

ఇది అభివృద్ధే అనుకోవాలా? ఇది అభివృద్ధే అయితే- రైతుకెందుకు ఇది అందలేదు? ఎవరి కుట్ర ఎంత వుంది యిందులో? రాజులూ, జమీందార్లూ, దొరలూ, నేటి పాలకులూ- ఎవరెవరిది ఎంతెంత పాపం? వ్యవసాయిక విప్లవాలు సైతం, యింకా యెంతకాలం విఫలత చెందుతాయి. సాగునీరూ, తాగునీరూ, పంటకు మార్కెట్, మార్కెట్ యెరుకకు విద్యా, పశువులకూ, తనకూ వైద్య సదుపాయం, యింతేగదా నాయన్లారా నా రైతుకి కావలసినవి! అంతపెద్ద పాలకులు- యివే అందివ్వలేక పోయారంటే- పాలకులకు శక్తిలేకగాదు, ఇచ్ఛలేక!

ఇచ్ఛాపురం నించి చెన్నపట్నందాకా- యీ నేలకోసం నడిచిన రైతు- ఇవ్వేళెందుకు నేలనొదిలేసి వలసపోతున్నాడు. భూవి భారమెందు కయింది? భూమిని దున్నే నాగలెందుకు విరిగింది? నాగలి చుట్టూ బతికే సమస్త వృత్తులెందుకు చిదిగిపోయేయి. ఊరెందుకు చిన్నబోయింది? ఊరి పథకాల ఫలకాలు తప్పా- పలుకరించే మనుషులెందుకు లేరు?

బహుశా- నాగలి గురించిన ప్రశ్నల వెనుక- యిన్నిన్ని ప్రశ్న లుండొచ్చు. అవన్నీ కదిలివుండచ్చు. కవిని నిద్రపోనీయక పోయుండొచ్చు. బాల్యంలో విన్న తాతయ్య, తాతమ్మల తరం నించీ- యింటి చుట్టూ, పంట చుట్టూ పలుబంధాలుగా అల్లుకున్న అనేకానేక జ్ఞాపకాలకు 'నాగలి' కేంద్రమన్నది యెరుకలోకి వచ్చుండొచ్చు. ఔను, గౌర్నాయుడుకే గాదు- మన అందరికీ- 'నాగలి' కేవలమొక ఉత్పత్తి సాధన పరికరం మాత్రమే కాదు- ఒకానొక ఉత్పత్తి సంబంధమది. సమస్త సహవాస జీవనాన్నీ పండించే వొక మానవీయ సాంస్కృతిక రూపమది.

సహజీవన వికాసాన్ని కోరుకునేది వ్యవసాయం అవుతుంది గానీ సహజీవన వినాశనాన్ని కోరుకునేది వ్యవసాయం కాదు. అలా కోరుకునేది వ్యాపారం! నాగలిది వ్యవసాయం, వ్యాపారం కాదు. అందుకే- 'నాగలి'ని ప్రేమిస్తాను. అభిమానిస్తాను, పూజిస్తాను. 'నాగలి' కోసం- నడుస్తాను... అని, గౌరునాయుడు- సరైన చారిత్రిక సందర్భంలో కవిగా తన కర్తవ్యాన్ని నిర్వహించేడు. జనజీవన సస్యశ్యామలం కోసం- చాలు బోసాడు.

కవీ..... నీ.... నాగలి... వెంట మమ్మల్నీ నడవనీయి!

17-10-06 **- శ్రీకాకుళ సాహితి**

శ్రీకాకుళం.

# నాగలి

అనుకోలేదు నేను
ఇలాటి ప్రశ్న వొకటి ఎదురౌతుందని
అనుకోలేదు నేనెప్పుడూ
ఆ ప్రశ్నకు
జవాబు వెతుక్కోవలసి వస్తుందని

నన్ను నేను మరిచిపోకుండా
నా ఇంటిగోడకు అలంకరించుకున్న
చిన్ని నాగలిని చూపిస్తూ అడిగాడు
నా మనవడు ఆంగ్లంలో
అదేమిటి... అని...

మబ్బుల తలపాగచుట్టి
వేకువ ములుగర్రపట్టి
అదిలిస్తాడు సూర్యుడు
తూరుపు కొండల్లి కోడెగిత్తలు కేసి
సాగిస్తాడు ఏరువాక
వేల వేల కిరణాల నాగళ్ళు పూసి
తొలకరి చినుకుల పలకరింపులు
పుడమి ఎడదలో
మొలకల పులకింతలు
ఇది వ్యవసాయవేదం
ఇది విశ్వ చైతన్య జీవననాదం.

♦ ♦

మట్టిని మించిన మహాకావ్యం
మరొకటుందా సృష్టిలో
మట్టికి సాటి మరేదీ
సృజనాత్మకతలో
మృత్తిక చుట్టూ పరిభ్రమించని
నాగరికత వుంటుందా?
మృత్తిక నంటని
చరిత్ర ఉంటుందా?
మృత్తిక ఒక అద్భుతం
మృత్తిక ఒక అమృతం.

జ్ఞానం మట్టి
గానం మట్టి
మౌనం మట్టి
ధ్యానం మట్టి
మట్టిలో లేనిదేదీ
మనిషిలో లేదు
మట్టిలో ఉన్న దేన్నీ
మనిషి వొదులుకోలేదు
మట్టికీ మనిషికీ మధ్య
మహోన్నత సంస్కృతికి
వారధి నాగలి
సారధి నాగలి.

మట్టిని చదివింది నాగలి
మట్టిని తరచింది నాగలి
మట్టిని తెరిచింది నాగలి

ఆత్మగౌరవ చిహ్నంగా
శిరసునెత్తి నిలచింది నాగలి.

ఆ నాగలిప్పుడు
ఉదయాస్తమయాలు లేని
రాత్రి గుండె మీద
గతాన్ని తవ్వుకుంటున్నది
దిగులు గీతం పాడుతున్నది.

ఆరుద్ర అడుగు జాడల్లో
సీతమ్మ వారి సెమట సుక్కలు
చాలు చాలునా
ఎరుపు మెరుపుల వజ్రపు తునకలై
పలకరించిన పరిమళాల రోజుల్ని
తలచుకుని తలచుకుని
పులకరించి పోతున్నది.

ముసురు మబ్బుల ముసుగులో
మూడు పొక్కల్ల మంటి పొయ్యి
మూల మండీయేసి నోరావలించే
ఉల్లిబాములా
కళ్ళముందు కదలాడి
పీడకల గాసిన పిల్లడిలా
తులుక్కు తులుక్కు పడుతున్నది.

గౌరీపున్నమి
నందెన్న సంబరాలు గుర్తుకొచ్చి
కార్తీక మేఘాల వెండి పందిళ్ళ కింద
వరి వెన్నుల తురాయి పొగల

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1485**

* * *